# శానంపూడిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- రాత్రి అయితే మట్టి మాఫియా ఆగడాలు
- చోద్యం చూస్తున్న మైనింగ్, మండల అధికారులు



**విశాలాంధ్ర - సింగరాయకొండ :** సింగరాయకొండ మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో ఉన్న ఎర్ర మట్టిని తొవ్వుకొని సొమ్ము చేసుకుంటున్న పలువురి మట్టి మాఫియాపై ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం సింగరాయకొండ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో వారు గతంలో ఎన్నిసార్లు అధికారులు వచ్చి పట్టుకునే ప్రయత్నం చేయగా మేము రాజకీయ నాయకులు అంటూ అధికారులను భయపెడుతూ పలువురు రాజకీయ బడా నాయకుల పేర్లతో అధికారులను భయపెడుతున్నారు. గత ప్రభుత్వంలో కూడా ఇలాగే జరిగిందని కొన్ని పత్రికల్లో కథనాలు వచ్చాయి ఆ తర్వాత నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి అన్ని శాఖలకు ఉత్తర్వులు జారీ చేస్తున్నప్పటికీ ఈ మైనింగ్ శాఖ మాత్రం నిద్ర మత్తులోనే ఉంది. ఇదే ఆసరాగా తీసుకున్న పలువురు మట్టి మాఫియా నాయకులు పగలు రాత్రి తేడా లేకుండా భారీ జెసిబిలతో టిప్పర్లు పెట్టి మట్టిని తరలిస్తున్నారు. దీని వల్ల శానంపూడి రహదారి గుంతల మాయం అవుతూ ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. పర్యవరణానికి ముప్పు అవుతుంది. భూగర్భ జలం అటుగంటుతుంది. ఇకనైనా అధికారులు ఈ మైనింగ్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రావినూతల వెంకటేష్ మాదిగ, కో కన్వీనర్ మోజేష్ మాదిగ పాల్గొన్నారు.



## వైసీపీ కార్యకర్తపై దాడి



**విశాలాంధ్ర-పుల్లలచెరువు :** పుల్లలచెరువుబీ వైసీపీ కార్యకర్తపై అగ్రకులానికి చెందిన టిడిపి నాయకులు దాడి చేసిన సంఘటన మండలంలోని మానేపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. మానేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీపాలెం యువకుడు కొండా అశోక్, అదే గ్రామానికి చెందిన బైరెడ్డి సంజీవరెడ్డి ఇద్దరు మిత్రులు కావడంతో మంగళవారం రాత్రి ఊరిబయట ఉన్న హెూటల్ వద్ద కలవడంతో అశోక్ అనే అతను సంజీవరెడ్డిని ఏరా బాగున్నావా. ఏమి చేస్తున్నావ్ అని పలకరించాడు. సంజీవరెడ్డి ప్రక్కనే ఉన్న మిగిలిన వారు అరే అని పిలవడం ఏంటి అని ఆశోక్‌తో చిన్న పాటి ఘర్షణ జరగడంతో పాటు కులం పేరులో దుర్భాషలాడుతూ మా కింద బతకాలి మీరు మమ్మల్ని మీరు అరే అనేది ఎంటిరా అని చెప్పరా అని మాటలు అంటుండడంతో అక్కడ ఉన్న ఇద్దరిని, సర్దుబాటు చేసి పంపారు. రాత్రి 10.30 గంటల సమయంలో ఎస్సీపాలెంలోని ప్రజలు నిద్రిస్తున్న సమయంలో సంజీవర్ రెడ్డితో పాటు తమటం సుబ్బారెడ్డి, పాతకోటి అంజిరెడ్డి, బైరెడి చిన్న ఒసిబి రెడ్డిలతో పాటు మరికొందరు కలిసి అశోక్ ను ఇంటి నుంచి బయటకు పిలిచి దాడి చేశారు. దీంతో ముక్కు చీలడంతో పాటు తలకు బలమైన గాయాలు కావడంతో వైపాలెంలో వైద్యశాలలో ప్రమయు చికిత్సను నిర్వహించి ఒంగోలుకు రెఫర్ చేయడంతో, ఒంగోలుకు హాస్పటల్‌కు తరలించారు. మానేపల్లి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి గ్రామంలో జరిగే పలు గొడవల్లో ఇతని ప్రమేయం తప్పక ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు.

## ఉచిత పునరుత్పత్తి చికిత్స శిబిరం

**విశాలాంధ్ర-సిఎస్ పురం :** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో సిఎస్పురం మండలం కోమటికుంట్ల గ్రామంలో ఉచిత పునరుత్పత్తి చికిత్స శిబిరం మరియు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎదకురాని పశువులను పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. మరియు గర్భకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పశువులను పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఎదకు వచ్చిన పశువులకు కృత్తిమ గర్భాధారణ ఇంజక్షన్లు చేయడం జరిగింది. అలాగే చూడు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 8 పశువులకు కృత్తిమ గర్భధారణ 15 చూడి పరీక్షలు 32 పశువులలో గర్భకోస సంబంధిత వ్యాధులకు చికిత్స అందజేయడం జరిగింది. మరియు 155 దూడలకు నట్టల నివారణ 567 సన్న జీవాలలో నట్టల నివారణ, 40 పశువులకు సాధారణ అనారోగ్య సమస్యలకు చికిత్స అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్పురం పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రమేష్,డిజిపేట పశు వైద్యశాల పశువైద్య అధికారి మునీర్, పామూరు మండల పశువైద్యశాల పశు వైద్య అధికారి డాక్టర్ సాయి,వెలిగండ్ల పశువైద్యశాల పశువైద్యఅధికారి డాక్టర్.హనుమాన్ అలాగే చింతపూడి సర్పంచ్ సరోజమ్మ పాల్గొన్నారు.

## మన్నం వెంకటేశ్వర్లు మృతికి నివాళులు

**విశాలాంధ్ర-పామూరు :** మన్నం వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ 1వ వార్డు సభ్యులు (మాజీ డీలర్) మన్నం వెంకటేశ్వర్లు ఆకస్మిక మృతి చెందారు. బుధవారం వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి మండల టిడిపి అధ్యక్షులు పూవ్వాడి వెంకటేశ్వర్లు, వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసమల్లి ప్రభాకర్ చౌదరి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, దేవరపు మాలాద్రి, గ్రామ కమిటీ అధ్యక్షులు మాలాద్రి పలుగురు నివాళులర్పించారు.

## కంది పంట రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**విశాలాంధ్ర - పొదిలి :** రైతులు అందరూ తప్పని సరిగా కంది పంటను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి జైనులబ్దిన్ అన్నారు. బుధవారం మండలంలోని కంభాలపాడు, నందిపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తూంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ ధర తక్కువగా ఉంటే కంది కొనుగోలు కేంద్రాల దగ్గర అమ్ముకోవడానికి అవకాశం ఉండదని, కావున రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. రబీలో వేసినటువంటి పంటలను పంట నమోదు చేయించుకోవాలని, అలాగేఈ కేవైసీ కూడా చేయించుకోవాలని తెలియజేశారు. మండల ఉద్యానవన అధికారి డి.సంధ్యా మాట్లాడుతూ ఉద్యానవన శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేశారు. రైతులు భాస్వరం ఎరువు ఎక్కువగా ఉండే వాటిని పూర్తిగా ఆపివేయాలన్నారు.

## రెంటపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం




**విశాలాంధ్ర-పుల్లలచెరువు :** రెంటపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరమును నిర్వహించడం జరిగింది. డాక్టర్ నాగూరు మీరా మాట్లాడుతూ పశు వైద్య శిబిరములో భాగముగా గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందు తాపించటం జరిగింది. సుమారుగా 15 దూడలకు నులిపురుగులు మందు, 3500 గొర్రెలకు నట్టల మందు, 2 చూడిపరీక్షలు, 28 అనారోగ్యము గల పశువులను పరీక్షంచటం జరిగింది. లేగ దూడలకి నులిపురిగు మందు తాపించటం జరిగింది. అనారోగ్యం గల పశువులను పరీక్షంచి తగిన మందులు ఇవ్వటం జరిగింది. గర్భకోస పరీక్షలు, చూడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పశు వైద్య శిబిరంకు గ్రామ సర్పంచ్, మండల పశువైద్య అధికారి డాక్టర్. నాగుల మీరా పాల్గొన్నారు.


muthoot HOUSING FINANCE

**ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్ :** టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624
**కార్పొరేట్ ఆఫీస్ :** 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517,
**బ్రాంచ్ చిరునామా:** శ్రీనివాస్, డి.నం.57-2-15, కిలారువారి వీధి, పంటకాలువ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.
**అధీకృత అధికారి:** సంప్రదించు వ్యక్తి: ఓంకారేష్ జి, మొబైల్ నం.: 9902067892, Email Id: authorised.officer@muthoot.com

**స్థిర ఆస్తుల విక్రయానికి ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6)తో చదివే ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ ప్రకటన.**
రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) నుండి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు రావల్సిన బకాయిలు ప్లస్ వడ్డీ తిరిగి పొందేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) కింద జారీ చేయబడిన డిమాండ్ నోటీసు (లు) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడిన ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ కు తనఖా పెట్టిన/ఆధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను "ఎచ్చట ఉన్నది అలాగే", "ఉన్నది ఉన్నట్లు", "అక్కడ ఉన్నది ఏమైనా" మరియు "రీకోర్స్ లేని పద్ధతిలో"" ఈ కింద పేర్కొన్న రుణాఖాతాల్లోని ఆస్థి(లు)లు విక్రయించబడునని ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)లకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. విక్రయం వెబ్ పోర్టల్: https://sarfaesi.auctiontiger.net/EPROC/ పై ఇ-వేలం ద్వారా నిర్వహించబడును.

| వ. నం. | రుణఖాతా సంఖ్య /రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ తనఖాదారు(లు) పేరు | మొత్తం బకాయి (రూ.లు) & వర్తించే భవిష్యత్తు వడ్డీ | స్వాధీన టైప్& తేదీ | తనిఖీ తేదీ మరియు సమయం | రిజర్వు ధర (రూ.) | ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి ) | ఇ-వేలం తేదీ & సమయం | బిడ్ సమర్పణకు చివరి తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1. | MHFLPROCHI000005007888 1. గాదె లక్ష్మీనారాయణ 2. గాదె రజని | 06-జనవరి, 2025 నాటికి రూ.11,88,034.98/-(పదకొండు లక్షల ఎనభై ఎనిమిది వేల ముప్పైనాలుగు రూపాయల తొంభై ఎనిమిది పైసలు మాత్రమే) | లాంఛనప్రాయ స్వాధీనత తేదీ: 16, డిసెంబరు-2024 | 04/ఫిబ్రవరి/2025, ఉ.11.00 గం. నుండి మ.03.00 గం.లు | రూ. 17,10,000/- (పదిహేడు లక్షల పదివేల రూపాయలు మాత్రమే) | రూ.1,71,000/- (లక్షా డెబ్బై ఒక్క వేలరూపాయలు మాత్రమే) | 05-మార్చి-2025 ఉ.12.00 గం. నుండి మ.01.00 గం.లు | 04-మార్చి-2025 ఉ.10.00 గం. నుండి సా.5.00 గం.లు |
| | **హామీగా పెట్టిన ఆస్తి(లు) వివరాలు :** బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం ఉప జిల్లా, నాగారం మండలం, ఎడుపల్లి గ్రామ పంచాయతీ, ఎడుపల్లి గ్రామంలో డోర్ నెం.241-12, డోర్ నెం.1-66, అసెస్‌మెంట్ నెం.166గా ఉన్న ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: పంచాయతీ సి.సి.రోడ్ 40.6 అడుగులు, దక్షిణం: చింతల నాగేశ్వర రావు స్థలం-54 అడుగులు. పశ్చిమం: విప్పరాల ఆదాం స్థలం-40 అడుగులు. ఉత్తరం: గాదె లక్ష్మీ నారాయణ మిగిలిన స్థలం-54.6 అడుగులు. | | | | | | | |

**నియమ నిబంధనలు:** 1)ఈ ఇ-వేలం సర్ఫేసీ చట్టం, 2002 క్రింద ఉన్న మార్గదర్శకాల ప్రకారం ఈ కింద పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు లోబడి మరియు ఉద్దేశించిన బిడ్డర్లు సమర్పించాల్సిన ఆఫర్/టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతులకు కచ్చితంగా లోబడి ఉంటుంది. 2) అమ్మకం **"ఎక్కడ ఉందో అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" "అక్కడ ఉన్నది ఏదైనా" మరియు "రీకోర్స్ లేకుండా"** షరతులతో విక్రయించబడును. 3) ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం పోర్టల్ అనగా https://sarfaesi.auctiontiger.net/EPROC/ నందు లభ్యమయ్యే నిర్దిష్ట బిడ్/ఆఫర్/టెండరులో ఆఫర్/బిడ్‌ను తప్పనిసరిగా "ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్" పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తీసిన ధరావత్తు సొమ్ము డిపాజిట్ ("ఇఎండి")తో పాటు సమర్పించవలెను. ఆసక్తిగల బిడ్డర్ బిడ్/టెండరు/ఆఫర్ డాక్యుమెంట్స్‌తో పాటు కేవైసీ డాక్యుమెంట్లు అనగా పాన్‌కార్డు నకలు, బిడ్డర్ ఐడెంటిటీ ధ్రువీకరణ పత్రం మరియు చిరునామా ధృవీకరణ, పాస్ట్‌పోర్ట్ నకలు, ఎన్నికల కమిషన్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవాటి నకలు కూడా జతచేయాలి. 4) ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు, ఆస్తి(లు)కి సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం వెల్లడించినవి తప్ప, ఎటువంటి రుణభారాలు/క్లెయిమ్‌లు లేవు. అయితే ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్ చట్టబద్ధమైన బకాయిలు/రుణభారాలు/ మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/మునిసిపల్ పన్నులు, నిర్వహణ / సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు నీటి పన్నులు లేదా స్టాంప్ డ్యూటీ, జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఛార్జీలు మరియు పేర్కొన్న ఆస్తులకు సంబంధించి విక్రయ ధృవీకరణ పత్రం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఏవైనా ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో సహా ఏవైనా ఇతర బకాయిలకు బాధ్యత వహించదు. విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు చెల్లించాలి. ఆసక్తిగల బిడ్డర్లు ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేసుకుని సంతృప్తి చెందాలి. 5) విజయవంతమైన బిడ్డర్/కొనుగోలుదారు తుది బిడ్ మొత్తంలో 25% (ఇప్పటికే చెల్లించిన 10శాతం ఇ.ఎం.డి సర్దుబాటు చేసిన తర్వాత) అధీకృత అధికారి బిడ్‌ను ఆమోదించిన తర్వాతి పని దినాలలోపు చెల్లించాలి. 6) అమ్మకపు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారుకు అమ్మకం యొక్క ధృవీకరణను తెలియజేసిన 15 రోజులలోపు లేదా అధీకృత అధికారి రాతపూర్వకంగా మరియు పూర్తిగా వారి అభీష్టానుసారం అంగీకరించిన, పొడిగించిన వ్యవధిలోగా చెల్లించవలెను. విజయవంతమైన బిడ్డర్ చెల్లింపులో డిఫాల్ట్ అయితే, ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని తిరిగి వేలానికి ఉంచబడుతుంది మరియు డిఫాల్ట్ చేసిన రుణగ్రహీతకు ఆస్తి మరియు మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్ ఉండదు. 7) ఇఎండి డిపాజిట్ చేసిన ఆసక్తిగల బిడ్డర్ ఇ-వేలం పోర్టల్‌లోకి లాగిన్ అవ్వడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో ఏదైనా సహాయం అవసరమైతే, పని దినాలలో కార్యాలయ వేళల్లో మా సర్వీస్ ప్రొవైడర్ **M/s e-Procurement Technologies Limited** – (అక్షన్ టైగర్), హెల్ప్‌లైన్ నం.లు: 9173528727 & 63518 96643, శ్రీ మౌలిక్ శ్రీమాలి ఇ-మెయిల్ ఐడి: **maulik.shrimali@auctiontiger.net** ని సంప్రదించవచ్చు మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్నల కోసం పైన పేర్కొన్న విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చు. 8) ఎటువంటి కారణం చూపకుండానే ఏవైనా/అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఉద్దేశిత బిడ్డర్ల నుండి స్వీకరించబడిన అన్ని బిడ్‌లు ఎంహెచ్‌ఎఫ్‌సిఎల్‌పై ఎటువంటి బాధ్యత/క్లెయిమ్ లేకుండా వారికి తిరిగి ఇవ్వబడతాయి. 9) హామీగా పెట్టిన ఆస్తిని తిరిగిపొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సర్ఫేశీ చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. 10) ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏదైనా కారణం చేత విఫలమైతే, సెక్యూర్డ్ క్రెడిటార్ ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం నిర్వహించి సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను అమలు చేయవచ్చని దయచేసి గమనించండి. 11) అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ https://muthoothousing.comమరియు ఎం/ఎస్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (అక్షన్ టైగర్) యొక్క వెబ్‌పోర్టల్ https://muthoothousing.com-(అక్షన్ టైగర్) మరియు యొక్క వెబ్ పోర్టల్ https://sarfaesi.auctiontiger.net/EPROC/ చూడండి.

ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారు(లు)/తనఖాదారు(లు లకు సర్ఫేశీ చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల్లోని రూల్ 8 & 9 ప్రకారం చట్టబద్ధ 30 రోజుల నోటీసు ఇవ్వడమైనది.

ప్రదేశం: ప్రకాశం, తేదీ: **29-జనవరి-2025** **సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున**